بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 01.11.2024 (Telugu)**

## బనూఖురైజ యుద్ధ నేపథ్యంలో
## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 01.11. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ
نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. బనూ ఖురైజా యుద్ధ మరిన్ని వివరాలు ఇట్లు గలవు. ఈ యుద్ధములో ఇద్దరు ముస్లింలు అనగా హజ్రత్ ఖల్లాద్ బిన్ సువైద్ (రజి) మరియు హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్ (రజి) అమరులైనారు. కాని బనూ ఖురైజా హతులైన యూదుల సంఖ్య గురించి విభేదాలు గలవు. వివిధ కథనాలలో ఆరు వందల నుండి తొమ్మిది వందలని ప్రస్తావించబడెను. కాని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) పరిశోధన ప్రకారము ఇట్లు వ్రాశారు. హజ్రత్ సాద్ నిర్ణయం మేరకు సుమారు నాలుగు వందల మంది ఆ రోజు హత్యకు గురైరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఆదేశించి ఆయా హతులను సమాధి చేయుటకు ఏర్పాట్లు చేయించిరి. ఇస్లాం వ్యతిరేకులు సంఖ్యను అతిశయోక్తితో ప్రస్తావిస్తు ఇస్లాం ఒక క్రూరమైన ధర్మమని నిర్ధారిస్తుంటారు.

ఈ కాలపు ఒక అహ్మదీ స్కాలర్ సయ్యద్ బరకాత్ గారు కూడ తమ పుస్తకము 'రసూలె అక్రం ఔర్ యహూద్ హిజాజ్ మే' చాలా గొప్ప పరిశోధనతో ఇట్లు వ్రాశారు. కనులు మూసుకొని కథనాలన్నిటిని నమ్ముకుంటు పోవుట వివేకము కాదు. ఆయా కథనాలను క్రొత్తగా పరిశీలించ వలసిన అవసరమున్నది. చాలా ఎక్కువ అతిశయోక్తికి పాల్పడినారని తెలుస్తుంది. వారి పరిశోధన ప్రకారము బనూ ఖురైజా యుద్ధములో హతులైన యూదుల సంఖ్య ఇరవై కంటే ఎక్కువ లేదు. వీరు మరింత తగ్గించారు. ఇది కాస్త వివేకానికి చేరువలో ఉన్నది. వీరి కొన్ని విషయాలు వివేకముతో కూడినవై ఉన్నవి. వీరి పరిశోధనను ఆధారంగా చేసుకోవచ్చును.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు బనూ ఖురైజ యుద్ధములో హతులైన యూదుల సంఖ్యపై విమర్శలు చేస్తున్న ముస్లిమేతర చరిత్రకారులకు సమాధానంగా ఇట్లు వ్రాశారు. బనూ ఖురైజ సంఘటన గురించి ముస్లిమేతర చరిత్రకారులు తప్పుడు పద్ధతులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా దాడులు చేశారు. సుమారు నాలుగు వందల యూదుల హత్యా శిక్ష వలన వారిని క్రూరుడు, హింసాత్ముడైన పరిపాలనాధికారిగా ప్రవేశపెట్టారు. ఈ విమర్శకు పునాది ధార్మిక అసూయపై గలదు. కొందరు ముస్లింలు కూడ వీరికి ప్రభావితమైనారు.

ఈ విమర్శకు సమాధానంగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా బనూ ఖురైజ గురించి ఏ తీర్పును క్రూరమైనదని అంటున్నారో అది సాద్ బిన్ ముఆజ్ (రజి) తీర్పు. అది వారి సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పు కానందున దాని వలన వారి సల్లల్లాహు అలైహి వసల్లంను విమర్శించుట తగదు. రెండవ విషయమేమనగా అప్పుడు ఎదురైన పరిస్థితుల దృష్ట్యా ఆ తీర్పు ఏమాత్రం పొరపాటైనది, క్రూరమైనది కాదు. మూడవ విషయమేమనగా తీర్పు కంటే ముందే సాద్ (రజి) వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో వాగ్దానం తీసుకొనెను. కావున వారు సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని పాటించుటకు కట్టుబడి ఉండిరి. నాలుగవ విషయమేమనగా నేరస్తులు స్వయంగా ఈ తీర్పును అంగీకరించి, దీనిని విమర్శించలేదు. హుయ్యి బిన్ అక్తబ్ హత్యకు గురవుతున్నప్పుడు మాట్లాడిన విషయంతో ఇదే విషయం బహిర్గతమగుతుంది. అతడు దీనిని తన కొరకు దైవ నిర్ణయంగా భావించెను. కావున ఇందులో వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనవసరంగా జోక్యం చేసుకోవలసిన అవసరం లేకుండెను.

సాద్ (రజి) తీర్పు తర్వాత వారి సల్లల్లాహు అలైహి వసల్లం మిగిలిన బాధ్యత ప్రకారం ఎంతో గొప్పగా ఈ తీర్పును అమలు చేయించిరి. అది కరుణ, దయకు ఆదర్శంగా భావించవచ్చును. కావున బనూఖురైజ సంఘటన గురించి వారి సల్లల్లాహు అలైహి వసల్లంపై నిశ్చయంగా ఎలాంటి విమర్శకు అవకాశం లేదు. ఇందుకు భిన్నంగా ఈ సంఘటన వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తమ సద్గుణాలు, అద్భుత నిర్వహణ, వారి సహజ కరుణ, దయకు ఒక గొప్ప సాక్ష్యంగా నిలుస్తుంది.

అసలు తీర్పునకు చెందిన మిగిలిన ప్రశ్న గురించి చరిత్రతో తెలుస్తున్నదేమనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడు మదీనాలో నివసిస్తున్న యూదుల మూడు తెగలు బనూ ఖైన్‌ఖా, బనూ నజీర్, బనూఖురైజతో శాంతి ఒప్పందం కుదుర్చుకొనిరి. దాని ప్రకారం ముస్లింలు, యూదులు శాంతియుతంగా మదీనాలో నివసింతురు, పరస్పరం స్నేహపూర్వక సంబంధాలతో వ్యవహరించు కొందురు, ఒకరు మరొకరి శత్రువులకు ఎలాంటి సహాయం చేయరు, ఏదేని బయటి తెగ లేదా తెగల ద్వారా మదీనాపై దాడి జరిగినచో అందరు సంయుక్తంగా దానిని ఎదురింతురు. ఒప్పందం చేసుకున్న వారిలోని ఎవరైనా వ్యక్తి లేదా తెగ ఒప్పందను భంగపరచినచో లేదా అశాంతి, పీడనంనకు కారణమైనచో ఇతరులు దానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టుదురు. విభేదాలు, వివాదాలన్నీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో ప్రవేశపెట్టబడును. వారి సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అందరు పాటించవలసిందే. కాని ప్రతి వ్యక్తి లేదా తెగ గురించి అతని ధర్మం, శాసనం ప్రకారం తీర్పు వెల్లడించుట తప్పనిసరి.

ఈ ఒప్పందంను అందరి కంటే మొదట బనూ ఖైన్‌ఖా ఉల్లంఘించెను, ముస్లిములతో యుద్ధమునకు సిద్ధమయ్యెను. కాని వారు ముస్లిములతో ఓటమికి గురైనప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించిరి, నగర శాంతికి భంగము కలుగకూడదని, వారి దుష్టత్వము నుండి ముస్లిములు సురక్షితంగా ఉండాలని వారిని నగరము నుండి బహిష్కరించి సరిపెట్టుకునిరి. ఇంకా ఎక్కువ సమయము గడువక ముందే బనూ నజీర్ తెగ కూడ తిరుగుబాటుకు పాల్పడెను. అందరి కంటె మొదట వారి నాయకుడు కాబ్ బిన్ అష్రఫ్ ఒప్పందమును భంగ పరిచి ఖురైష్ మరియు ఇతర తెగలతో ముస్లిములకు

వ్యతిరేకంగా కుట్రలు ప్రారంభించి చివరికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హత్యకు కుట్ర పన్నెను. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో ఈ వ్యక్తి హత్యకు గురికాగ అతని తెగ వారి సల్లల్లాహు అలైహి వసల్లం హత్యకు ప్రణాళిక రచించెను. వారి రక్తపాత సంకల్పముల గురించి తెలియగ వారు సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హెచ్చరించి శిక్షను నిర్ణయించిరి. అప్పుడు వారు ముస్లింలతో యుద్ధమునకు సన్నద్ధమైరి. ఈ యుద్ధంలో బనూ ఖురైజ వారికి (బనూ నజీర్‌కు) సహకరించెను. బనూ నజీర్ పరాజయము పాలైనప్పుడు కూడ వారు సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజను పూర్తిగా క్షమించిరి. బనూ నజీర్ మదీన నుండి శాంతి యుతంగా వెళ్ళి పోవుటకు అనుమతించిరి. ఈ ఉపకారమునకు బనూ నజీర్ చెల్లించిన ప్రతిఫలం ఏమిటనగా మదీనా నుండి వెళ్ళిపోయిన తరువాత వివిధ అరబ్ తెగలతో కలిసి ఒక మహా సైన్యంను తీసుకొని మదీనాపై దాడికి దిగిరి. ఇస్లాంను నామరూపాల్లేకుండా చేయనంత వరకు తిరిగి వెల్లిపోకూడదని అందరితో గట్టి వాగ్దానము తీసుకొనిరి. ఇటువంటి ప్రమాదకర సమయములో యూదుల మూడవ తెగ బనూ ఖురైజ తిరుగుబాటుకు పాల్పడెను. అప్పుడు. మూడు వేల ముస్లింలు నిస్సహాయ స్థితిలో అవిశ్వాసుల పదిహేను వేల క్రూర, భయంకర సైన్యం చేతిలో ముట్టడించబడి ఉండిరి. వారికి తమ మరణం వాకిలిలో కనిపిస్తుండెను. ముస్లిం స్త్రీలపై, పిల్లలపై వెనుక నుండి బనూ ఖురైజ దాడులకు పాల్పడెను. బనూ ఖురైజ పాల్పడిన ఈ పని వాగ్దాన భంగము, తిరుగుబాటు మాత్రమే కాక ఒక ప్రమాదకరమైన చర్యగా అభివర్ణించబడెను.

ఇటువంటి పరిస్థితులలో వారి వాగ్దాన భంగం, తిరుగుబాటు, హత్య ప్రయత్న నేరాలకు బదులుగా విధించబడిన శిక్ష సరియైనదే. మరో మార్గము లేకుండెను. ఇటువంటి పరిస్థితిలో మూడు శిక్షలకు మాత్రమే అవకాశముండెను. ఒకటి మదీనాలో వారిని బంధించి ఇండ్లకే పరిమితం చేయడం. రెండవది నగర బహిష్కరణ, మూడవది యుద్ధ వీరులను హత్యచేసి మిగిలిన వారిని బంధించుట. మొదటి శిక్షలో ఒక శత్రువు జాతిని తమ నగరములో బంధించుటకు ఆ కాలం ప్రకారం అవకాశమే లేకుండెను. ఎందుకనగా కుట్రలు, దుష్టత్వము, రహస్య మోసాలకు గతం మదిరిగా వారికి పూర్తి స్వేచ్ఛ లభించినట్లవుతుంది. కాని వారి ఖర్చుల బాధ్యత ముస్లింలపై పడుతుండెను. ఆయా ఖర్చులను భరించు శక్తి ముస్లింలకు లేకుండెను. రెండవ శిక్ష నగర బహిష్కరణ అనగా యూదులను మదీనా నుండి బయటకు పోవుటకు అనుమతించడంతో ఇస్లాం క్రూర శత్రువుల సంఖ్యను పెంచుకోవడమే అగును. వీరు ఇస్లాం శత్రువుల వరుసలలో చేరి తమ భయంకర, శత్రుత్వ ప్రచారము, రహస్య చర్యల వలన ఇస్లాం వ్యతిరేక పిలుపులకు నాయకులుగా ఎదుగుటకు తహతహలాడు తుండిరి. ఈ కాలపు పరిస్థితుల ప్రకారము ఇలా వ్యవహరించుట ఆత్యహత్య కంటే తక్కువేమి కాదు. ప్రపంచ పటములో శత్రువులను బ్రతికించుటకు తాము ఆత్యహత్య చేసుకొనే జాతి ఏద్తెన కనిపిస్తుందా! లేనిచో నిశ్చయంగా దీని వలన ముస్లింలను నిందించుట భావ్యముకాదు. కావున ఈ రెండు శిక్షలు అసాధ్యమైనవి. వీటిలోని దేనిని అవలంభించినా నిశ్చయంగా తమనుతాము నాశనము చేసుకొనుటయే అగును. ఈ రెండు శిక్షలను విడిచి పెట్టినచో మిగిలిన మార్గమునే అవలంభించబడెను. ఇదే కారణము వలన ఇస్లాం మిత్రులలో లేని మార్గోలీస్ చరిత్రకారుడు సైతం ఈ సందర్భమున ఇట్లు ఒప్పుకోక తప్పలేదు. అనగా సాద్

నిర్ణయం అప్పటి పరిస్థితులలో మరో దారి లేక వెల్లడించబడెను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదుల మధ్య కుదిరిన ఒప్పందములోని ఒక నిబంధన ఇట్లుండెను. యూదుల గురించి ఏదైన తీర్పు వెల్లడించవలసిన అవసరము వచ్చినప్పుడు వారి శాసనము ప్రకారమే తీర్పు వెల్లడించవలెను. తౌరాత్‌ను పరిశీలించినచో అందులో బనూ ఖురైజ పాల్పడిన నేరాల వంటి నేరాలకు విధించవలసిన శిక్షనే సాద్ బిన్ ముఆజ్ (రజి) బనూ ఖురైజ కొరకు విధించిరి. సారాంశమేమనగా సాద్ తీర్పు ఒక రకంగా కఠినమైనదని భావించ వచ్చును. కాని న్యాయమునకు విరుద్ధము కానేకాదు. ఆ తీర్పు యూదుల శాసనం ప్రకారమే వుండెను.

ఏదిఏమైనప్పటికి ఈ తీర్పు సాద్ బిన్ ముఆజ్ (రజి) గారిది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పు కానేకాదు. ఒక పరిపాలన అధ్యక్షునిగా ఈ తీర్పును అమలు పర్చుటకు ప్రభుత్వ పరంగా తగిన ఏర్పాట్లు చేయటమే వారి బాధ్యత. దానిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో గొప్పగా నెరవేర్చిరి. అది నేటి అత్యంత నాగరికత, కరుణ, దయ గల ప్రభుత్వమునకు కూడ ఉత్తమ ఆదర్శంగా భావించవచ్చును.

ప్రస్తుతం ఇస్లాంను విమర్శిస్తున్న వారికి ఇదే సమాధానం సరియైనది. ఈ విమర్శలకు మనలోని కొందరు ప్రభావితమగుతున్నారు. బనూ ఖురైజను ఉదా॥గా తీసుకొని పాలస్తీనీయులకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలను సమంజసమని అంటున్నారు. వాస్తవానికి నేటి పరిస్థితుల దృష్ట్యా దానికి దీనికి పోలికే లేదు. సారంశమేమనగా ఇదంత ముస్లింల తప్పిదమే వారు తమ స్వార్థముల కొరకు ఇస్లాం గౌరవంను అంతం చేశారు. అల్లాహ్ తఆలా వారికి సద్బుద్ధి ప్రసాదించుగాక ! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*